విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలి

● జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

దోమలపల్లి జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న జడ్పీ సీఈఓ

నల్లగొండ రూరల్/శాలిగౌరారం, సెప్టెంబర్ 25: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ మండలంలోని దోమలపల్లి జడ్పీ హెచ్ఎస్, శాలిగౌరారం మండలంలోని వల్లాల మోడల్‌స్కూల్ విద్యార్థులకు పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ మీన్స్‌కం మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్‌కు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేషనల్ స్కాలర్‌షిప్ పరీక్షకు సిద్ధమయ్యేందుకు స్టడీ మెటీరియల్ దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఫౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి, కొప్పు రాంబాబు, లక్ష్మారెడ్డి, హెచ్ఎం కొమ్ము శ్రీనివాస్, మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్ సంధ్యారాణి పాల్గొన్నారు.

గంజాయి రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలి

● ఎస్పీ శరత్ చంద్ర పవార్

నీలగిరి, సెప్టెంబర్ 25 : గంజాయి రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పిలుపునిచ్చారు. బుధవారం నల్లగొండ మెడికల్ కళాశాలలో మిషన్ పరివర్తన్ కార్యక్రమంలోభాగంగా మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కొంతమాత్రం సంతోషం కోసం డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ సేవిస్తూ పట్టుబడవితే ఆరు నెలల వరకు జైలుశిక్ష పడుతుందన్నారు. ఎవరైనా గంజాయి, మాదక ద్రవ్యాలు సేవిస్తున్నట్లు తెలిస్తే టోల్ ఫ్రీనంబర్ 8712670266కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు నాయక్, డీఎస్పీ శివరాంరెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివాణి, సూపరింటెండెంట్ డాక్టర్ అరుణకుమారి, సైక్రియాటిస్ట్ శివకుమార్, టూటౌన్ సీఐ డానియల్‌కుమార్, ఎస్ఐ నాగరాజు పాల్గొన్నారు.

పోలీస్ డ్యూటీ మీట్

జిల్లా పోలీస్ కార్యాలయంలో కేసుల దర్యాప్తు, ఫొరెన్సిక్స్, ఫింగర్ ప్రింట్స్, నేర పరిశోధన ఫొటోగ్రఫీ, డాగ్ స్క్వాడ్స్, బాంబు డిస్పోజల్ టీమ్ వంటి అంశాల్లో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డ్యూటీ మీట్ నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎస్పీ ప్రారంభించారు. సిబ్బంది వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు.

సకాలంలో ఆస్తి పన్ను చెల్లించాలి

● మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్

మున్సిపల్ కమిషనర్‌కు ఆస్తిపన్ను డీడీని అందిస్తున్న భవన యజమాని

నీలగిరి, సెప్టెంబర్ 25 : నల్లగొండ పట్టణ ప్రజలు సకాలంలో ఆస్తిపన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ కోరారు. బుధవారం పట్టణంలోని కలెక్టరేట్ వద్ద ఉన్న గ్రామీణ వికాస్ బ్యాంక్ భవన యజమాని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆస్తిపన్ను రూ. 7,13,016 డీడీని కమిషనర్‌కు అందించారు. ప్రజలు చెల్లించిన పన్నులతో మున్సిపాలిటీ నిర్వహణ సులభమవుతుందని పేర్కొన్నారు.

జీఓ 25ను రద్దు చేయాలని ఉపాధ్యాయుల నిరసన

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

మర్రిగూడ, సెప్టెంబర్ 25 : ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ జీఓ 25ను సవరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ జీఓ 25ను సవరించి ప్రాథమిక పాఠశాలల్లో తరగతికో ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చీరాం, పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐతరాజు నాగయ్య, మండలాధ్యక్షుడు పాల్వాయి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాస బాలరాజు, యూటీఎఫ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, శ్రీరమణ పాల్గొన్నారు.

గీత కార్మికులకు సేఫ్టీ మోకులపై శిక్షణ

మోకుల వినియోగంపై శిక్షణ ఇస్తున్న అధికారులు

నకిరేకల్, సెప్టెంబర్ 25 : ఎక్సైజ్, బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నకిరేకల్, కట్టంగూర్, కేతేపల్లి మండలాలకు చెందిన కల్లుగీత కార్మికులకు సేఫ్టీ మోకులపై(కాటమయ్య కిట్) బుధవారం నకిరేకల్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారికి మోకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ మల్లయ్య, బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి సంజీవ, కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ జానయ్య, నాయకులు వెంకటేశ్వర్లు, చెవుగోని సీతారాములు, కొండ వెంకన్న, రాచకొండ వెంకట్‌గౌడ్, సొసైటీ కార్యవర్గం పాల్గొన్నారు.

సామూహిక అనగాష్టమి వ్రతం

మిర్యాలగూడ, సెప్టెంబర్ 25: పట్టణంలోని సాయి దత్త ఆశ్రమంలో బుధవారం అనగాష్టమి వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో నాగసాయి, దత్తాత్రేయ విగ్రహాలకు అభిషేకాల అనంతరం భక్తులు వ్రతాలు ఆచరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

DR.MMR COLLEGE OF PHYSICAL EDUCATION
Thangadapally, Chouduppal, Yadadri, Bhongir Dist - 508252
B.P.Ed (2024 - 2025)
'B' Category Admissions
B.P.Ed - 25 Seats
Management Quota Admissions are Available
The Eligible and Interested Candidates can apply on or before Dt : 29-09-2024 any information.
Contact : 9390964913,9885487869

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఇల్లు అమ్మబడును
సూర్యాపేట 60Ft రోడ్డులో BN విగ్రహం దగ్గర, 1100 గజాల తూర్పు, ఉత్తర, దక్షిణం రోడ్డు గల ఇల్లు అమ్మబడును, వివరాలకు సంప్ర॥ సెల్:9490637036.
NLG-

పోయినవి
నేను అనగా హీరేకార్ శివకుమార్, S/o.హీరేకార్ రాజ్‌కుమార్, R/o. భువనగిరి టౌన్, నాకు సంబంధించిన Pass Port No.N9831359 గలది హైదరాబాద్ నుండి గుట్ట బస్సులో 17-09-2024న బస్సులో వెళ్తుండగా పోయినవి. ఎవరైన సమాచారం తెలిస్తే కింద నెంబరుకు కాల్ చేయగలరు. 9030974900.
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు, పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇతర 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ

వైద్యారోగ్య శాఖలో ఫార్మసిస్ట్‌ల పాత్ర కీలకం

● అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భంగా నిర్వహించిన ర్యాలీని ప్రారంభిస్తున్న అదనపుకలెక్టర్ పూర్ణచంద్ర

నీలగిరి, సెప్టెంబర్25 : వైద్యారోగ్యశాఖలో ఫార్మసిస్ట్‌ల పాత్ర కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర అన్నారు. ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భంగా బుధవారం క్లాక్‌టవర్ సెంటర్‌లో నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మాసిస్టులు రోగ నిర్ధారణ చేసిన తర్వాతే వైద్యులు చికిత్స ప్రారంభిస్తారన్నారు. ఫార్మాకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఫార్మసిస్టు అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఫార్మాసిస్ట్ పరమాత్మ కృషి వల్లే నేడు మెడిసిన్‌లో గోలుసుకట్టు రాతకు చెక్ పడిందన్నారు. ఆయన మన జిల్లాకు చెందిన వ్యక్తి కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, వైద్యారోగ్యశాఖ ఉద్యోగులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి వయోవృద్ధులకు వివిధ కార్యక్రమాలు

నీలగిరి, సెప్టెంబర్ 25 : అక్టోబర్ 1న ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర తెలిపారు. వీటికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సక్కుబాయితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26న వయోవృద్ధులకు క్రీడా పోటీలు, 27న అవగాహన సదస్సులు, 28న తల్లిదండ్రుల పోషణ చట్టంపై జిల్లాస్థాయిలో సదస్సు, 29న అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో సదస్సులు, 30న అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాండ్ పేరెంట్స్‌డే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వయో వృద్ధులు సముద్రా మల్లికార్జున్, శ్రీనివాస్‌రెడ్డి, మునగాల నాగిరెడ్డి, భీమనపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

పోషకాహారంతో రక్తహీనత దూరం

● జిల్లా సంక్షేమాధికారి సక్కుబాయి

విద్యార్థినులకు రక్త పరీక్షలను పరిశీలిస్తున్న డీడబ్ల్యూఓ సక్కుబాయి

నీలగిరి, సెప్టెంబర్ 25 : చిన్నారులు, విద్యార్థులు సరైన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను అధిగమించవచ్చని జిల్లా సంక్షేమాధికారి బి.సక్కుబాయి అన్నారు. బుధవారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని చర్లపల్లి ఉన్నతపాఠశాలలో కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు ఆరోగ్యవంతంగా ఉండేందుకు బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. చిన్నారులు అనారోగ్యం బారిన పడితే ఆకలి మందగించడం, శారీరకంగా బలహీనంగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. అనంతరం బాలికలు, గర్భణులు తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీఓ తూముల నిర్మల, సూపర్‌వైజర్ పార్వతి, రాములబండ పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

పంటచేలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

తిప్పర్తి, సెప్టెంబర్ 25 : కృషి విజ్ఞానకేంద్రం కంపసాగర్, వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తల బృందం బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలో పర్యటించింది. రైతులు సాగు చేసిన వరి, పత్తి పంటలను వారు పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు, ఉక్కపోత వాతావరణం వల్ల పలు రకాల చీడపీడలు ఆశించే అవకాశం ఉందని, రైతులు వాటిని గుర్తించిన వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీనివాస్ రావు, లింగయ్య, రాములమ్మ, పల్లవి, ఏఈఓలు మురళీధర్, వేణుగోపాల్, రైతులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : సీపీఎం

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

నిడమనూరు, సెప్టెంబర్ 25 : హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం పార్టీ నిడమనూరు గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వం 300 రోజులైనా అమలు చేయడం లేదని విమర్శించారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్, నాయకులు కొండేటి శ్రీను, కోమండ్ల గురువయ్య, ఆకారపు నరేశ్, శ్రీనివాస్‌రెడ్డి, ఇరిగి కోటయ్య పాల్గొన్నారు.

హాలియాను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

హాలియా బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

హాలియా, సెప్టెంబర్ 25 : హాలియాను స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి కోరారు. స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజినీర్ రవికుమార్, బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ భవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లాలో పలుచోట్ల వర్షం

జిల్లా కేంద్రంలో కురుస్తున్న వర్షం

నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్25(నమస్తే తెలంగాణ) : ఉమ్మడి జిల్లాలో రెండు రోజులుగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం కూడా చాలా చోట్ల వర్షం కురిసింది. మంగళవారం రాత్రి వరకు త్రిపురారం, దామరచర్ల మండలాల్లో 12 సెంటీమీటర్లకు పైగా, శాలిగౌరారంలో 9.5సెం.మీ, అడవిదేవులపల్లిలో 8.6, నార్కట్‌పల్లిలో 7.7సెంటీమీటర్ల వర్షపాతం నమోదుకాగా బుధవారం సాయంత్రం 8గంటల వరకు సూర్యాపేట మండలంలో అత్యధికంగా 5.6 సెం.మీటర్ల వర్షం కురిసింది. చండూరులో 4.3సెం.మీ, కేతేపల్లిలో 3.2సెం.మీ, రామన్నపేటలో 3సెం.మీగా నమోదైంది. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలు ఒకటిరెండు రోజులు పాటు కొనసాగనున్నట్లు వాతావరణ శాఖ సూచిస్తోంది. అయితే వర్షాలతో వరి పంటకు, పండ్ల తోటలకు ఉపశమనం లభిస్తుండగా మెట్టప్రాంతాల్లోని పత్తి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది.

మూడు గేట్ల ద్వారా మూసీ నీటి విడుదల

కేతేపల్లి, సెప్టెంబర్ 25 : నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని మూసీ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం 3,390.14 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నది. దాంతో అధికారులు ప్రాజెక్టు మూడు క్రస్ట్ గేట్లను 2 అడుగుల మేర ఎత్తి 2,744.77 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. కుడి కాల్వకు 169.47 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 265.31 క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు(4.46 టీఎంసీలు)కాగా ప్రస్తుతం 643.95 అడుగులు(4.19 టీఎంసీలు)గా ఉన్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

నేడు చాకలి ఐలమ్మ జయంతి

నీలగిరి, సెప్టెంబర్ 25 : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని గురువారం జిల్లా కేంద్రంలోని సాగర్‌రోడ్డులో ఉన్న చాకలి కమ్యూనిటీహాల్లో నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమశాఖ అధికారి రమేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చాకలి సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారలు, ప్రజలు హాజరు కావాలని కోరారు.

రేపు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఈ నెల 27న జిల్లా కేంద్రంలోని పాలకేంద్రం వద్ద గల బాపూజీ విగ్రహం వద్ద నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమశాఖ అధికారి రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరి సస్పెన్షన్

గుర్రంపోడ్,సెప్టెంబర్ 25: పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినందుకు మండలంలోని కొప్పోలుకు చెందిన సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఆవుల వెంకన్న, మొసంగి గ్రామ నాయకుడు నిరసనమెట్ల బాలయ్యను ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్యయాదవ్ తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేసేవారిపై క్రమశిక్షణ చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, సెప్టెంబరు 25 : విద్యుత్ లైన్ల మర్మతు పనులు చేపడుతున్న దృష్ట్యా గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జిల్లా కేంద్రంలోని రహమాన్‌బాగ్, శ్రీరాంనగర్‌కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విషయాన్ని గ్రహించి సహకరించాలని కోరారు.

మిర్యాలగూడ రూరల్ పీఎస్‌కు ఇద్దరు ఎస్ఐలు

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్25 : మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌కు ఇద్దరు ఎస్ఐలను నియమిస్తూ బుధవారం ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. సూర్యాపేట వన్‌టౌన్ పోలీస్ స్టేసన్‌లో పని చేస్తున్న బి. లోకేశ్, నల్లగొండ వన్‌టౌన్‌లో పని చేస్తున్న ఎన్.సందీప్‌రెడ్డిని మిర్యాలగూడ రూరల్‌కు బదిలీ చేశారు. గతంలో రూరల్ ఎస్ఐగా పని చేసిన నరేశ్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో వీఆర్‌కు అటాచ్ చేశారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

మునుగోడు, సెప్టెంబర్ 25 : మండలంలోని కచాలాపురం నుంచి నేరటోనిగూడెం వరకు రూ.2.40 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు పనులను బుధవారం గ్రామస్తులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొలగోని సత్యం, నాయకులు నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచులు గురజా రామచంద్రం, మిర్యాల వెంకన్న, పాలకూరి యాదయ్య,జిల్లా వెంకన్న పాల్గొన్నారు.

పండిట్ దీన్ దయాల్ జయంతి

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 25: పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 109వ జయంతిని బుధవారం డ్వాబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. దీన్‌దయాల్ విగ్రహానికి ఏఐసీబీ ఉపాధ్యక్షుడు పొనుగోటి చొక్కారావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, దామోదర్‌రావు, ఆరోరా పాఠశాల కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రాజెక్టుల పెండింగ్ పనులు పూర్తి చేయాలి

● అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నీలగిరి, సెప్టెంబర్ 25 : జిల్లాలో వివిధ ప్రాజెక్టుల కింద చేపట్టిన భూసేకరణ, పునరావాస కేంద్రాలకు సంబంధించిన పెండింగ్ పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ సూచించారు. జిల్లాలోని ప్రాజెక్టుల పురోగతిపై బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంగా అన్ని ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ పనులపై నివేదిక కోరినట్లు తెలిపారు. ఉదయ సముద్రం సర్వేకు సంబంధించి ప్రత్యేకంగా బృందాన్ని ఏర్పాటు చేయాలని ఏడీని ఆదేశించారు. పెండ్లిపాకల ప్రాజెక్టు భూసేకరణ వేగంగా పూర్తి చేసి అవార్డు పాస్ చేయాలన్నారు. గొట్టిముక్కల, ధర్మారెడ్డి కాల్వకు సంబంధించిన బిల్లులు వెంటనే పాస్ చేయాలన్నారు. సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎఫ్ఓ రాజశేఖర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్డీఓలు, ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలను ఆదుకోవడమే లక్ష్యం

● ఎమ్మెల్యే వీరేశం

కల్యాణలక్ష్మి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, సెప్టెంబర్ 25 : పేదింటి ఆడబిడ్డలను ఆదుకోవమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి వివిధ పథకాలు అమలు చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పట్టణం, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 54 మంది, చిట్యాల మండలానికి చెందిన ఐదుగురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను బుధవారం నకిరేకల్‌లోని సాయిబాబా కల్యాణ మండపంలో ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, తానీల్దార్ ఎస్‌కే జమీరొద్దీన్, డీటీ యశ్వంత్, ఆర్ఐ రామారావు, కౌన్సిలర్లు గాజుల సుకన్య, చౌగోని శ్రీనివాస్, మట్టిపల్లి వీరు, లక్ష్మణ్, సునీల్ పాల్గొన్నారు.

ప్రేమించానన్నాడు.. పెండ్లి చేసుకోమంటే చంపేశాడు

● యువతి హత్య కేసులో నిందితుల అరెస్ట్ ● లైంగిక దాడి చేసి హతమార్చిన నిందితులు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 25: దామరచర్ల మండలంలో ఇటీవల జరిగిన యువతి హత్య కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు వివరాలు వెల్లడించారు. దామరచర్ల మండలానికి చెందిన యువతి(19)ని అదే మండలంలోని పుట్టలగడ్డ గ్రామానికి చెందిన రూపావత్ నాగు రెండేండ్లుగా సదరు యువతితో ప్రేమాయణం సాగిస్తున్నాడు. పెండ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెతో శారీరక సంబంధం పెట్టుకున్నాడు. ఈ క్రమంలో యువతికి రెండుసార్లు గర్భస్రావం చేయించాడు. తనను పెండ్లి చేసుకోవాలని సదరు యువతి నాగును అతడి గ్రామానికి వచ్చి నిలదీయగా అందుకు నిరాకరించాడు. ఈ నెల 14న సాయంత్రం కూడా యువతి నాగును నిలదీసింది. అయితే మాట్లాడి సమస్యను పరిష్కరించుకుందామని చెప్పి నాగుతో పాటు అతడి బావ క్రాంతి, తల్లి బుజ్జి యువతిని గ్రామ శివారులోకి తీసుకెళ్లారు. బుజ్జిని రోడ్డుపై కాపలాగా నిలబెట్టి యువతిపై నాగుతో పాటు అతడి బావ క్రాంతి లైంగిక దాడి చేశారు. అనంతరం యువతి గొంతు నొక్కి చంపి చెట్టుకు వేలాడ దీశారు. సదరు యువతి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లుగా చిత్రీకరించారు. యువతి ఒంటిపై గాయాలు ఉండడంతో మృతురాలి కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ వీరబాబు ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నాగు, బుజ్జిని అరెస్ట్ చేసి విచారించగా వారు నేరం ఒప్పుకున్నారు. నేరానికి పాల్పడిన రూపావత్ నాగు, రమావత్ క్రాంతికుమార్, రూపావత్ బుజ్జిని బుధవారం అరెస్ట్ చేసి కోర్టులో రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి రావాల్సి ఉందని డీఎస్పీ పేర్కొన్నారు. రూరల్ సీఐ వీరబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

- ఏడీఏ దేవ్‌సింగ్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 25: యూరియాను ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ ఏడీఏ దేవ్‌సింగ్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. పీఏసీఎస్ కార్యాలయాల్లో యూరియా అందుబాటులో ఉందన్నారు. పీఏసీఎస్‌ల వద్ద 180.59 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ వ్యాపారుల వద్ద 478.36 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నట్లు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో 7001 మంది రైతులకు రేషన్‌కార్డులు లేవని, ఇప్పటివరకు 4855 మంది వివరాలను అప్‌లోడ్ చేసినట్లు తెలిపారు. మిగతా రైతులు తమ కుటుంబ వివరాలను నిర్ధారణ చేయించుకోవాలన్నారు. ఇట